క్లుప్తంగా

నేడు గృహసారథుల అవగాహన సదస్సు

ఉలవపాడు: మండల పరిధిలో నియమితులైన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జీసీఎస్ మండల ఇన్‌చార్జి ధనకోటేశ్వరరావు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ఉలవపాడు పోలీస్‌స్టేషన్ పక్కన ఉన్న ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు కొమ్మూరు కనకారావు హాజరవుతారని తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు కిట్లు అందజేత

ఉలవపాడు: గ్రామ పంచాయతీ కార్మికులకు సోమవారం కిట్లు అందచేశారు. కొబ్బరినూనె, సబ్బులు, దుస్తులు, బూట్లు కలిపి కిట్లుగా అందచేశారు. సర్పంచ్ మానికల నాగలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి విజయమ్మ చేతుల మీదుగా వీటిని అందించారు.

నేడు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

కందుకూరు రూరల్: నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఎన్నికల సంఘం నుంచి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సీతారామయ్య సోమవారం తెలిపారు. ఉదయం 10.30 గంటలకు జరిగే సమావేశానికి హాజరుకావాలని కోరారు.

రవ్వా శ్రీనివాసులకు సంక్రాంతి పురస్కారం

కందుకూరు అర్బన్: హైదరాబాద్ భారతీయ విద్యా భవన్‌లో ఆదివారం మయూరి ఆర్ట్స్ నిర్వహించిన కార్యక్రమంలో కందుకూరు శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు రవ్వా శ్రీనివాసులు సంక్రాంతి పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ సొసైటీ ద్వారా కొన్నేళ్లుగా వివిధ రంగాల్లో సేవలందించినందుకు ఈ అవార్డు అందుకున్నట్లు తెలిపారు.

86 మందికి వైద్య పరీక్షలు

గుడ్లూరు: ఇంటింటా వైద్యం–ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బసిరెడ్డిపాలెంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి మారుతీరావు 86 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందచేశారు. అనంతరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ హెల్త్‌పై సూచనలు చేశారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే ఎటువంటి వ్యాధులు రావాలన్నారు. రక్తహీనత నివారణకు విద్యార్థినులు ఐరన్ మాత్రలు వాడుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సలీంబాష, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చెస్‌లో టంగుటూరు విద్యార్థులకు గోల్డ్ మెడల్



గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు

టంగుటూరు: ప్రకాశం జిల్లా ఓపెన్ చెస్ చాంపియన్‌షిప్ పోటీల్లో టంగుటూరు చైతన్య హైస్కూల్ విద్యార్థులు తుల్లిబిల్లి ఆరాధ్య, అభినవ్ బుద్ధ గోల్డ్ మెడల్ సాధించారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ వీవీ రమణ, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు అభినందించారు.

అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి



సమీక్ష నిర్వహిస్తున్న ఎంపీడీఓ విజయశేఖర్

కందుకూరు రూరల్: గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ విజయశేఖర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహించారు. వచ్చిన అర్జీలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు.

సమన్వయంతో ముందుకు సాగుదాం

- కలిసి పనిచేద్దాం.. జగనన్నను మళ్లీ సీఎం చేద్దాం
- ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్



పీసీపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

పీసీపల్లి(కనిగిరి రూరల్): కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు అందరూ సమన్వయంతో పనిచేసి జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పీసీపల్లి మండలంలోని ఐకేపీ కార్యాలయ ఆవరణలో సోమవారం గృహసారథుల, కన్వీనర్ల శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను, పార్టీ విధి విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతులను చేయాలన్నారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో అర్హులందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత గృహసారథులు, కన్వీనర్లపై ఉందన్నారు. టీడీపీ పాలనలో దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. చంద్రబాబు మోసపూరిత కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అనంతరం జేసీఎస్ కన్వీనర్లకు మా నమ్మకం నువ్వే జగనన్న ప్రచార సాధన కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అత్యాల జఫన్య, జెడ్పీటీసీ లక్ష్మీ కాంతంరెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి, చెరుకూరి సతీష్ చౌదరి, కొండారెడ్డి, బ్రహ్మయ్య, ఒకేరెడ్డి, కరీం, జయరాంరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, యేరువ నర్సింహ చౌదరి, శేఖర్‌రెడ్డి, సరస్వతి, మీలా రమణమ్మ, పులి వెంకటేశ్వరరెడ్డి, మరియమ్మ, మూలే సీత, వెంకట్రావ్, మోహన్‌రెడ్డి, మేకల మాల్యాద్రి, జేమ్స్, నరేంద్ర, జేమ్స్ బాలయ్య చౌదరి, సానికొమ్ము రంగనాయకులరెడ్డి, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.



వెలిగండ్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

వెలిగండ్ల: 2024 ఎన్నికల్లో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంను చేసుకునేందుకు మనమంతా సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం సోమవారం సాయంత్రం సచివాలయ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ మాట్లాడుతూ కులమతాలకు, పార్టీలకు అతీతంగా గడిచిన మూడున్నర ఏళ్లలో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. ఆ పథకాలను ఈ నెల 7 నుంచి ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలన్నారు. టీడీపీ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. ఎంపీపీ రామన మహాలక్ష్మీ, మాజీ జెడ్పీటీసీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, ఆరెకటిక రాష్ట్ర చైర్మన్ దాదా కుమారిలక్ష్మి, ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి కె.పద్మావతి, రాష్ట్ర మెడికల్ డైరెక్టర్ పెరుగు మురళీకృష్ణ, సర్పంచ్ టి.సురేష్‌బాబు, పీఏసీఎస్ చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, జార్జి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ టి.దేవసహాయం, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు వై నాగూర్‌యాదవ్, యెలికె రమణయ్య, కె.వెంకట్రామయ్య, మేడం ఆదిరెడ్డి, టి.నాని పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆర్చిని పరిశీలించిన బాలినేని



వైఎస్సార్ ఆర్చి పరిశీలిస్తున్న బాలినేని

సింగరాయకొండ: మండలంలోని శానంపూడి జంక్షన్ వద్ద జాతీయ రహదారి పక్కన నూతనంగా నిర్మిస్తున్న ఆర్చిని సోమవారం సాయంత్రం ఒంగోలు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ రీజినల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి తన సొంత నిధులు సుమారు రూ.50 లక్షల అంచనా వ్యయంతో ఆర్చి నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఒంగోలు నుంచి నెల్లూరులో ఓ కార్యక్రమానికి వెళ్తున్న బాలినేని మార్గమధ్యంలో ఆర్చి వద్ద ఆగారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు బాలినేనికి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఆర్చిని త్వరలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడానికి ప్రయత్నిస్తున్నట్లు డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి వివరించారు. వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన చైర్మన్ పామర్తి మాధవరావు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, ఎంపీటీసీ పురిణి శ్రీనివాసులురెడ్డి, యన్నాబత్తిన చిన్నా, కొండపి మండల పార్టీ అధ్యక్షుడు గోగినేని వెంకటేశ్వరరావు, షేక్ పటేల్, సోమిశెట్టి సురేష్, సవళం కోటేశ్వరరావు, గూడూరు బాబి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కళా వేదిక ప్రారంభం

కందుకూరు అర్బన్: కందుకూరు టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యాయామ అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న తొట్టెంపూడి సుబ్బారావు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.5 లక్షలతో నిర్మించిన తొట్టెంపూడి వెంకటస్వామి, రంగమ్మ కళావేదికను ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కళాశాలలో కళావేదిక నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు కోలాటం, డ్యాన్స్ ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ కదిరి నాగేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కళావేదికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి

బైక్ అదుపు తప్పి యువకుడు మృతి

కొండపి: బైక్ అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన ఆదివారం రాత్రి మండలంలోని నెన్నూరుపాడు గ్రామంలో చోటుచేసుకోగా కొండపి స్టేషన్‌లో సోమవారం కేసు నమోదు చేశారు. ఎస్సై రామకృష్ణ కథనం మేరకు.. నెన్నూరుపాడు గ్రామానికి చెందిన కె.ప్రవీణ్ (21) ఆదివారం రాత్రి ఇంటి నుంచి బజారుకి బైక్‌పై బయలుదేరాడు. గ్రామంలో సెల్ టవర్ వద్ద వాహనం వేగాన్ని అదుపు చేయలేక యువకుడు కిందపడటంతో తలకు బలమైన గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ఒంగోలు జీజీహెచ్‌కు తరలించగా ఆదివారం రాత్రి మరణించాడు. యువకుని తండ్రి ఏసురత్నం జీజీహెచ్ నుంచి ఇచ్చిన వాంగ్మూలం మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఈ–క్రాప్ నమోదుతో రైతులకు ప్రయోజనం

సింగరాయకొండ: మండలంలోని రైతులు తాము పండించిన పంటలను ఈ–క్రాప్‌లో నమోదు చేసుకోవాలని తహసీల్దార్ సీహెచ్ ఉష సూచించారు. మండలంలోని సోమరాజుపల్లి పంచాయతీలో సోమవారం ఈ–క్రాప్ నమోదు ప్రక్రియను ఆమె పరిశీలించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు పంట బీమా వర్తించాలన్నా, ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై పొందాలన్నా ఈ క్రాప్ తప్పనిసరి అని పేర్కొన్నారు. మండలంలోని కనుమళ్ల, మూలగుంటపాడు గ్రామాలలో భూముల రీసర్వే కార్యక్రమం సాగుతోందన్నారు. కలికవాయలో రీ సర్వే కార్యక్రమం పూర్తయిందని గ్రామస్తులకు భూ హక్కు పత్రాలు కూడా అందజేశామన్నారు. వీఆర్‌ఓలు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా ఈ క్రాప్ నమోదు

పామూరు: పంటల ఈక్రాప్ నమోదు నిష్పక్షపాతంగా నిర్వహించాలని తహసీల్దార్ బీఆర్‌ఎల్‌వీ ప్రసాద్ అన్నారు. రబీ 2022–23కు సంబంధించి మండలంలోని పలు గ్రామాల్లో సాగుచేసిన పంటలకు చేసిన ఈ క్రాప్ నమోదుపై తహసీల్దార్ ప్రసాద్, ఏఓ కంచం రాధతో కలిసి పడమటి కట్టకిందపల్లె, బొట్లగూడూరు, రేణిమడుగు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ఆకస్మిక పంటల సాగు, ఈక్రాప్ నమోదును క్రాస్ చెక్ చేశారు. ఈక్రాప్ నమోదులో అవకతవకలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

ఈక్రాప్ నమోదుపై ఆర్డీఓ తనిఖీ

హనుమంతునిపాడు: మండలంలోని తిమ్మారెడ్డిపల్లెలో ఇటీవల నిర్వహించిన ఈక్రాప్ నమోదుపై కనిగిరి ఆర్డీఓ కిడారి సందీప్‌కుమార్ సోమవారం క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈక్రాప్ నమోదు పారదర్శకంగా ఉండాలన్నారు. తహసీల్దార్ ఎస్.హరిబాబు, ఏఓ సంపత్‌కుమార్, వీఏఏ ఆర్.సుప్రియ, వీఆర్‌ఓ బాదుల్లా, రైతులు ఉన్నారు.

రీ సర్వే పనులు వేగవంతం చేయాలి

కనిగిరి రూరల్: జగనన్న శాశ్వత భూ హక్కు– భూ రక్షణ పథకం అమలులో భాగంగా రీ సర్వే పనులను వేగవంతం చేయాలని కమిషనర్ డీవీఎస్ నారాయణ రావు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వార్డు సచివాలయ అడ్మిన్లు, ప్లానింగ్, రెవెన్యూ సెక్రటరీలతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా, సమన్వయంతో పనిచేయాలన్నారు. మేనేజర్ ప్రసాద్, ఆర్ఐ అర్జున్ రావు, టీపీఓ వివేకానందకుమార్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

సింగరాయకొండ: స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు రూ.6 వేల విలువైన స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేవీవీ రాష్ట్ర నాయకులు డాక్టర్ హరిబాబు మాట్లాడుతూ.. విద్యార్థినులు బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. హెచ్‌ఎం డి.భారతి, విశ్రాంత హెచ్‌ఎం కోటపాటి నారాయణ, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

నారాయణస్వామి ఆలయ ఆదాయం రూ.1.35 లక్షలు

సీఎస్‌పురం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి ఆదివారం రూ.1,35,128 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి తెలిపారు. స్వామి దర్శనం టికెట్ల అమ్మకం ద్వారా రూ.42,340, స్వామి లడ్డూ ప్రసాదం అమ్మకం ద్వారా రూ.20,760, శాశ్వత అన్నదాన పథకం నిర్వహణకు రూ.41,796, పంచామృత అభిషేకం నిర్వహణకు రూ.5,116, ఆలయ మహా ప్రాకారం నిర్మాణానికి దాతలు ఇచ్చిన విరాళాలు రూ.25,116 వచ్చినట్లు చెప్పారు.


సీఐటీయూ అధ్యక్షురాలిగా రఫియా

సీఎస్‌పురం: సీఐటీయూ మండల అధ్యక్షురాలిగా శీలంవారిపల్లి అంగన్‌వాడీ కార్యకర్త సీహెచ్ రఫియాను ఎంపిక చేశారు. సంఘ మండల కమిటీ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం రమేష్, ఆశావర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు రాఘవమ్మ ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల కార్యదర్శిగా బి.ఏసురత్నం, ఉపాధ్యక్షులుగా జి. నారాయణమ్మ, ఎం పుల్లయ్య, ఎస్ నాగమ్మ, సహాయ కార్యదర్శులుగా డి.తిరుపతయ్య, ఎస్‌కే నజీర్, బి.జాకబ్, ట్రెజరర్‌గా ఎస్ తిరుపతిరెడ్డి, సభ్యులను ఎన్నుకున్నారు.

కేజీబీవీకి కుర్చీల బహూకరణ

పీసీపల్లి: స్థానిక కస్తూరిబా పాఠశాలకు త్రినేత్ర ఫౌండేషన్ ప్రతినిధులు 15 కుర్చీలు బహూకరించారు. ఫౌండేషన్ ప్రతినిధి పలుకూరి ప్రసన్నవాణి ఆధ్వర్యంలో రూ.10 వేల విలువైన కుర్చీలను ఎస్‌ఓ సుజాతకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాతల సహకారం మరువలేనిదన్నారు.

గృహ సారథుల సమావేశాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, నాయకులు

సీఎస్‌పురం: గృహ సారథులకు నిర్వహించే సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు నియమించిన గృహ సారథులకు అవగాహనా సదస్సు స్థానిక ఆర్‌ఎంఎస్ కళ్యాణ మంటపంలో మంగళవారం ఉదయం 10 గంటలకు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఈ సమావేశంలో పాల్గొని గృహ సారథులకు అవగాహన కల్పిస్తారన్నారు. మండలంలో నూతనంగా నియమించిన గృహ సారథులు, సచివాలయాల కన్వీనర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు అటేలయ్య, సచివాలయ కన్వీనర్ల మండల అధ్యక్షుడు బైరెడ్డి తిరుపతిరెడ్డి, సర్పంచ్‌ల సంఘం జిల్లా కార్యదర్శి బొట్ల చిరంజీవి పాల్గొన్నారు.

చిన్నారులకు మరింత మెరుగైన వైద్య సేవలు



నవజాత శిశు స్థిరీకరణ యూనిట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మానుగుంట

- ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి

ఉలవపాడు: చిన్నారులకు ఉలవపాడు సీహెచ్‌సీ వైద్యశాలలో మరింత మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి అన్నారు. స్థానిక సీహెచ్‌సీ వైద్యశాలలో నవజాత శిశు స్థిరీకరణ యూనిట్ ప్రారంభోత్సవం, అభివృద్ధి కమిటీ సమావేశాల్లో సోమవారం ఆయన ట్లాడారు. పిల్లల వైద్య పరిరక్షణ కోసం ఈ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పుట్టిన వెంటనే పిల్లలకు ఎలాంటి వ్యాధులు ఉన్నాయి, వాటిని నియంత్రించడం కోసం ఈ యూనిట్ ఉపయోగపడుతుందని తెలిపారు. వైద్యశాల అభివృద్ధికి ప్రభుత్వం, దాతలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. యూనిట్‌లో మొత్తం 3 మిషన్‌లు ఏర్పాటు చేశారని, త్వరలో మరో రెండు వస్తాయన్నారు. వైద్యశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రిపేరులో ఉన్న ఎక్స్‌రే మిషన్ స్థానంలో మొబైల్ ఎక్స్‌రేను కొనుగోలు చేయాలని వైద్యాధికారి సతీష్‌బాబుకు తెలిపారు. వైద్యశాలలో చెప్పుల స్టాండ్‌లు కొనుగోలు చేయాలని నిర్ణయించారు. వైద్యశాలలో నెలకు ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయి, పిల్లల బరువు ఎంత ఉంటుందని వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. వైద్యశాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి సతీష్ బాబు, ఎంపీడీఓ చెంచమ్మ, మండల కోఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా, సర్పంచ్ నాగలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి విజయమ్మ, కమిటీ సభ్యులు బ్రహ్మయ్య, శివారెడ్డి, శైలజ.తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా తాళ్లూరు తిరునాళ్ల



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

కనిగిరి రూరల్: మండలంలోని తాళ్లూరులో మది విరాట్ పోతులూరి వీరబ్రహ్మంద్ర స్వామి తిరునాళ్ల మహోత్సవం వైభవంగా జరిగింది. తిరునాళ్ల సందర్భంగా స్వామి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆదివారం రాత్రితో ప్రారంభమైన తిరునాళ్ల సోమవారం ప్రత్యేక పూజలతో ముగిసింది. సోమవారం కళశాల ఊరేగింపు, స్వామి ఉత్సవ విగ్రహ ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం రాత్రి వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

తిరునాళ్ల సందర్భంగా ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభపై ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. నవరత్నాల పథకాలతో దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని కొనియాడారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాలన్నారు. మూలే మాలకొండారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, మాజీ సర్పంచ్ మూలే ఈశ్వరమ్మ, మాల కొండారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఎస్‌కే రహీం, ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు, రామనబోయిన శ్రీను, రాజారెడ్డి, శ్రీహరి రెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, గురు బ్రహ్మారెడ్డి, గాలి వెంకటేశ్వర్లు, గుడిపాటి వెంకటరెడ్డి, బి రామిరెడ్డి పాల్గొన్నారు.

ఏఈ చెన్నకేశవులకు సన్మానం

హనుమంతునిపాడు: పంచాయతీరాజ్ ఏఈ దాసరి చెన్నకేశవులకు డాక్టరేట్ వచ్చిన సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఎంపీపీ గాయం సావిత్రి, మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, ఎంపీడీఓ డి.ఈశ్వరమ్మ, మండల యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, కార్యాలయ సిబ్బంది సన్మానించారు.

క్లస్టర్ పరిధిలో సమస్యలు పరిష్కరించాలి



గృహసారథి నివాసంలో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు: గృహ సారథులుగా నియమితులైన వారు తమ క్లస్టర్ పరిధిలో వలంటీర్లతో కలిసి ప్రజా సమస్యలు పరిష్కరించాలని వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు సూచించారు. తద్వారా వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. సోమవారం కాఫీ విత్ గృహ సారథి కార్యక్రమంలో భాగంగా టంగుటూరు చెల్లెమ్మతోటలో నూకతోటి శాంతి నివాసానికి అశోక్ బాబు హాజరయ్యారు. గృహ సారథికి ప్రభుత్వ ఉచితంగా బీమా సౌకర్యం కల్పించిందని, పార్టీలో తగిన ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఇంటింటికీ వెళ్లి గత ప్రభుత్వ పాలన, జగనన్న ప్రభుత్వంలో అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, బీసీడి ఉదయకుమార్, రావి వెంకటేశ్వర్లు, వైఎస్సార్ టీఎఫ్ నాయకులు సూదనగుంట వెంకటస్వామి, ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు, ఏఎంసీ డైరెక్టర్ కొమ్ము సురేంద్ర, చక్కా రాజేశ్వరరావు, దాసరి సుబ్బారావు, కసుకుర్తి శ్రీనివాసరావు, కొణికి శ్రీను, దుగ్గిరాల పేర్రాజు, కొమ్ము కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మానవతా స్వచ్ఛంద సంస్థకు స్థలం వితరణ

సింగరాయకొండ: మండల కేంద్రంలోని బాలయోగిన గర్‌కు చెందిన వార్డు మెంబర్ గంజి సుబ్బారావు తన స్వంత స్థలం 3 సెంట్లను మానవతా స్వచ్ఛంద సంస్థకు ఉచితంగా అందజేశారు. సోమవారం సంస్థ ప్రతినిధులు దాత గంజి సుబ్బారావును ఘనంగా సత్కరించారు. సంస్థ ప్రతినిధులు డాక్టర్ హరిబాబు, జెట్టి చంద్రశేఖరరెడ్డి, కోటపాటి నారాయణ, పడిదపు రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ డాక్టర్‌గా హరిబాబు



కలెక్టర్ నుంచి ప్రశంశాపత్రం అందుకుంటున్న డాక్టర్ హరిబాబు

పామూరు: మండలంలోని బొట్లగూడూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ డి.హరిబాబు ఫ్యామిలీ ఫిజీషియన్ ఉత్తమ డాక్టర్‌గా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా సోమవారం ఒంగోలు స్పందన కార్యక్రమంలో డాక్టర్ హరిబాబు కలెక్టర్ దినేష్‌కుమార్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా బొట్లగూడూరు పీహెచ్‌సీ పరిధిలో 104 వాహనం ద్వారా ఎక్కువగ్రామాలను సందర్శించి పెద్దసంఖ్యలో గృహ దర్శనాలు చేసి వైద్య సేవలందించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారిని తరుచూ సందర్శిస్తూ వారికి వైద్యం, కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు సాధారణ వ్యాధులకు చికిత్స చేసినందుకు ఈ అవార్డ్ దక్కినట్లు సీహెచ్‌ఓ ఆవుల మురళి తెలిపారు. వైద్యశాల డాక్టర్ విజయ్‌కుమార్, సీహెచ్‌ఓ మురళి, వైద్యసిబ్బంది అభినందనలు తెలిపారు.

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

కందుకూరు అర్బన్: సమానత్వానికి వ్యతిరేకంగా, అవధులు లేని విద్యా కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా ఉన్న నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఏపీ విద్యా పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు స్థానిక అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీవీ సుబ్బారావు మాట్లాడుతూ విద్యా రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు నూతన జాతీయ విద్యా విధానాన్ని తయారు చేశారన్నారు.పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్. రాజశేఖర్, సింహాద్రి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, పి.రామకృష్ణ, సుదీర్‌బాబు,బాలాజీ , గోపి పాల్గొన్నారు.